# SUMMATIVE ASSESSMENT - I (A.P) 10A

**• CCE MODEL •**

**సిలబస్**

1. మాతృభావన
2. అమరావతి
3. జానపదుని జాబు
4. వెన్నెల
5. ధన్యుడు (ఉప॥ బాలకాండ)

## తెలుగు పేపర్ - II

**తరగతి 10**

సమయం : 2.45 గం॥లు | మార్కులు : 50

సూచనలు : 1. ఈ ప్రశ్నపత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని॥ల సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

## I. అవగాహన - ప్రతిస్పందన : (16 మా)

**1) రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **4 X 1 = 4 మా**

అ. విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల - అతిబల విద్యలను ఉపదేశించాడు.

ఆ. ఓ రాజా! నేనొక యజ్ఞాన్ని సంకల్పించాను.

ఇ. వశిష్ఠమహర్షి ఇచ్చిన మాట నిలబెట్టుకోమని దశరథునికి హితవు పలికాడు.

ఈ. రాముడు శబ్దభేది విద్యను ప్రదర్శిస్తూ తాటకపై బాణ ప్రయోగం చేశాడు.

**2) క్రింది అపరిచిత పద్యమును చదివి, అర్థవంతంగా భావం రాయండి.** **1 X 4 = 4 మా**

అల్పుడెపుడు పల్కునాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ ! వినురవేమ !

**క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు తగిన జవాబులు రాయండి.** **4 X 1 = 4 మా**

విద్యార్థికి క్రమశిక్షణ చాలా అవసరం. ఒక క్రమపద్ధతి ప్రకారం తన పనులన్నీ తానే చేసుకోవాలి. ఇతరుల ఆధారపడకూడదు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పనిని వాయిదా వేయకూడదు. ఆత్మనిగ్రహాన్ని అలవరచుకోవాలి చీటికీ మాటికీ కోపం తెచ్చుకోకూడదు. తోటివారిని చూసి ఈర్ష్య పడకూడదు. అసూయ పడకూడదు. చదువులోను సత్ప్రవర్తనలోనూ తోటి వారిని మించాలనే పట్టుదలతో కృషి చేయాలి. అంతేకాని వాళ్ళు నీ కంటే ముందున్నార అసూయ పడకూడదు. నీకంటే ముందున్న వారిపట్ల అసూయ కూడనట్లే, నీకంటే వెనుకబడినవారి పట్ల చులక భావం కూడా ఉండకూడదు. వాళ్ళకు తగిన ప్రోత్సాహమివ్వాలి.

ప్రశ్నలు :

3. విద్యార్థికి ఏది అవసరం ?

4. విద్యార్థి దేన్ని అలవరచుకోవాలి ?

5. ఏ విషయంలో పట్టుదలతో కృషి చేయాలి?

6. పై పేరాకు శీర్షిక నిర్ణయించండి.

**క్రింది కరపత్రం చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 X 1 = 4 మా**

**తెలుగు - వెలుగు**

తెలుగువాడా! మేలుకో! నీ మాతృభాషను కాపాడుకో!

రాజాస్థానాలలో, బంగారు పల్లకీలలో ఊరేగిన మన తెలుగుభాష వెలుగు క్రమంగా తగ్గుముఖం పట్టింది. జమీందారీ సంస్థానాలలో అగ్రతాంబూలాలను అందుకొన్న మన తెలుగు భాష అదృశ్యమౌతోంది. ప్రజల నాలుకలపై నర్తించి, అమృతం చిలికిన మన తెలుగు మృతభాషలలో చేరుతోందట. అందుకు మనం తెలుగుకు విలువ పెంచుదాం. తెలుగులోనే మాట్లాడుదాం! తెలుగు భాషను రక్షిద్దాం! తెలుగు భాషాసోయగాలను అందరికి పంచుదాం!

ఇట్లు :
తెలుగు భాషా పరిరక్షణ సమితి,
రాజమండ్రి.

ప్రశ్నలు :

7. ఈ కరపత్రం దేనికి సంబంధించింది ?

8. జమీందారీ సంస్థానాలలో అగ్రతాంబూలం అందుకొన్న భాష ఏది ?

9. తెలుగు భాషా పరిరక్షణకు మనం ఏమి చేయాలి ?

10. మన తెలుగు భాష ఎందులో చేరబోతున్నది ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత **(22 మా)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **5 X 2 = 10 మా**

11. పరశురాముని గురించి తెల్పండి.

12. "మీరు చెప్పినట్లుగా నడుచుకొమ్మని మా నాన్న గారు నన్ను ఆదేశించారు. వారి ఆజ్ఞ నాకు శిరోధార్యం" అని రాముడు తాటకను చంపటం విషయంలో విశ్వామిత్రునితో చెప్పిన మాటల నుండి మీరేం గ్రహించారు ?

13. భగీరథుడు గంగను భూమికి తీసుకు రావడంలో ఎలా సఫలమయ్యాడో మీ సొంతమాటల్లో వివరించండి.

14. రామాయణంలో ఉన్న కాండలెన్ని ? అవి ఏవి ?

15. తాటక ఎవరు ?

**క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **1 X 4 = 4 మా**

16. గంగావతరణాన్ని గురించి విశ్వామిత్రుడు రామునికి చెప్పడం వెనుక ఉన్న అంతర్యమేమిటి ?

**(లేదా)**

సమర్థులైన శిష్యులుగా రామలక్ష్మణులు ఎలా నిరూపించుకున్నారు?

**ఈ క్రింది ప్రశ్నలకు సృజనాత్మకంగా జవాబులు రాయండి.** **2 X 4 = 8 మా**

17. అమరావతిని సందర్శించిన ఇద్దరు పర్యాటకుల సంభాషణను ఊహించి రాయండి.

**(లేదా)**

మీ పాఠశాలలో జరిగిన పఠనోత్సవాన్ని వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

18. 'ప్రసారమాధ్యమాలు (టి.వి., సినిమాలు) నేటి సమాజాన్ని పెడదారి పట్టిస్తున్నాయి.' అనే విషయం గూర్చి ఇద్దరు మిత్రుల మధ్య జరిగిన చర్చను సంభాషణ రూపంలో రాయండి. **(లేదా)** రక్తదాన ప్రాధాన్యతను తెలియచేస్తూ కరపత్రం రాయండి.

## III. భాషాంశాలు : **(12 మా)**

**3 X 2 = 6 మా**

19. సాక్షీభూతం - ఈ జాతీయం అర్థాన్ని వివరించి, సొంతవాక్యప్రయోగం చెయ్యండి.

20. 'ఆజ్ఞోల్లంఘన' - సొంతవాక్యాన్ని రాయండి.

21. జవసత్వాలు ఉడిగిన ముసలివారిని హేళన చేయకూడదు. అనురాగం చూపి ఆదరించాలి. - ఈ వాక్యంలో గల జాతీయాన్ని గుర్తించి, దానిని ఏ సందర్భంలో ఉపయోగిస్తామో రాయండి.

**క్రింది ప్రశ్నలకు కోరిన విధంగా జవాబులు రాయండి.** **12 X ½ = 6 మా**

22. మా సర్దారుడు తొందరన్‌బడి యసన్మార్గంబునన్ బోయె - ఈ వాక్యాన్ని ఆధునిక వచనంలో రాయండి.

23. **పరధనాపహరణము కంటె దిరియుట మంచిది - ఈ వాక్యానికి సరైన ఆధునిక భాష వాక్యాన్ని గుర్తించండి.**

అ) ఇతరుల ధనం కాజేయడం కంటే బిచ్చమెత్తడం మంచిది.

ఆ) పరుల ధనం అపహరించడం అంటే బిచ్చమెత్తుకోవడమంత మంచిది.

ఇ) పరుల ధన అపహరణము దిరియుట.

24. నేను రాసిన కవిత్వం పత్రికలలో ముద్రితమైంది.సమాజం దేశ ద్రోహులను శిక్షించాలి.ఎన్నో పుస్తకాలు నాచే రాయబడ్డాయి.

**పై మూడు వాక్యాలలో ఉన్న ఒక కర్మణి వాక్యాన్ని గుర్తించి రాయండి.**

25. బోయి భీమన్న జానపదుని జాబు రాశాడు. ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది. (ఖాళీ పూరించండి.)

బోయి భీమన్న ........................................................................................ జాబు రాయబడింది.

26. "నాకు లేఖ రాయడం ఆలస్యం అయింది" అని అన్నాడు – పరోక్ష వాక్యంలో రాయండి.

27. "వెన్నెల వర్షంలా కురవటం నాకిష్టం" అని రాజు అన్నాడు. – పరోక్ష వాక్యం గుర్తించండి.

అ) వెన్నెల వర్షం కురవటం నాకిష్టమే అని రాజు అన్నాడు.

ఆ) వెన్నెల వర్షంగా కురువాలని రాజు అన్నాడు.

ఇ) వెన్నెల వర్షంలా కురవటం తన కిష్టమని రాజు అన్నాడు.

28. శివాజీ సోన్‌దేవ్ తప్పుని మన్నించాడు. – ఈ వాక్యాన్ని వ్యతిరేకార్థంలో మార్చినప్పుడు ఇలా మారుతుంది.

శివాజీ సోన్‌దేవ్ తప్పుని ................................

29. క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి.

వస్తూ, చదివి, తిని, చూడక.

30. క్రింది వాటిలో సరైన జతను ఎంపిక చేయండి.

అ) తింటూ, చూస్తూ – చేదర్థాలు

ఆ) చూసి, చదివి – క్త్వార్థాలు

ఇ) అంటే, రాస్తే – శత్రర్థాలు

31. దయచేసి నన్ను మన్నించండి. – ఈ వాక్యం ఏ రకమైన వాక్యమో గుర్తించండి.

అ) ప్రశ్నార్థకం

ఆ) ప్రార్థనార్థకం

ఇ) హేత్వర్థకం

32. సీత, సావిత్రి, అనసూయలు పతివ్రతలైన పుణ్యస్త్రీలు. – ఈ వాక్యం ఏ రకమైన వాక్యమో గుర్తించండి.

అ) సామాన్య వాక్యం

ఆ) సంయుక్త వాక్యం

ఇ) సంశ్లిష్ట వాక్యం

33. 'నా మాటలను వినండి' – అనే విధ్యర్థక వాక్యాన్ని ప్రార్థనార్థక వాక్యంగా మార్చి రాయండి.